పత్రికాప్రకటన కాకినాడ, డిశంబరు 02, 2020.

జిల్లాలో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు నిరంతరం పర్యవేక్షించే విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.

బుధవారం సాయంత్రం అమరావతి నుండి సివిల్ సప్లయి కమీషనర్ కోనా శశిధర్ జిల్లా జాయింట్ కలెక్టర్ల(ఆర్) లతో ధాన్యం కొనుగోలులో తీసుకోంటున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాలు లో ఏర్పాటు చేసిన ఖరీఫ్ సీజన్ ధాన్యంకొనుగోలు కాంట్రోల్ రూం నుండి జేసి తో పాటు వ్యవసాయ శాఖ జేడి కెవిడి ప్రసాద్, డిఎమ్ సిఎస్ ఇ.లక్ష్మీరెడ్డి, మార్కెటింట్ ఎడి శ్రీనివాసులు టీమ్ సభ్యులతో కలిసి జేసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుపై నిరంతరం పర్యవేక్షించే విధంగా సివిల్ సప్లయి కార్పోరేషన్ చెందిన 22మంది టెక్నికల్ అసిస్టెంట్ లతో రైతులు, పి.పి.సి కేంద్రాలు, ఆర్బికె సెంటర్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ , మండల వ్యవసాయ అధికారులతో నిరతరం సమాచారం సేకరించే వధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ' ధాన్యం కొనుగోలు చేయం ' అనే అంశం ఎక్కడా లేకుండా మండల తాహసిల్థార్లు, రెవెన్యూడివిజనల్ అధికారులకు తగిన విధంగా పర్యవేక్షించే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు జేసి తెలిపారు. కాకినాడ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెం.08886613611 ఉదయం నుండి సాయంత్రం వరకు పని చేస్తుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 92వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయడం జరిగిందని బుధవారం రోజున 13వేల500 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.

( సమాచార శాఖచే జారీ)